# డబ్బుకి లోకం సలాం

ఈ లోకంలో అత్యంత సుందరమయింది, అత్యంత భయంకరమైంది ఒకటే. డబ్బు.

ఈ వాక్యాలతో 'ఈ గంట గడిస్తే చాలు' అనే నవలని మొదలు పెట్టాను. ఈ వాక్యాలతో మొదలు పెట్టి నిజానికి చాలా నవలలు రాయచ్చు.

మనిషికి ఆక్సిజన్, అప్పుల కన్నా ముఖ్యం డబ్బు. జగన్నాటకం మొత్తం దాని కోసమే. డబ్బుకున్న విలువ మరిదేనికీ లేదీరోజుల్లో. డబ్బునిబట్టే మనిషిని గౌరవిస్తూంటారు. బాగా డబ్బున్న వాణ్ని హై క్లాస్ మనిషంటారు. వాడి బుద్ధి హై క్లాస్ కాకపోయినా గౌరవిస్తారు. డబ్బులేని వాణ్ణి మిడిల్ క్లాస్ అంటారు.

ఉండి లేనట్లుగా వున్న వాణ్ణి అప్పర్ మిడిల్ క్లాస్ అంటారు.

మనుషుల్లాగే దేశాలనీ విభజించడానికి డబ్బే ప్రాతిపదిక అయింది. సంపన్న దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు, థర్డ్ వరల్డ్ ేశాలు ఇలా. మన దేశంలో రిజర్వేషన్స్ పెట్టడానికి కారణం కూడా బ్బే. అప్పట్లో ఆర్థికంగా బలహీనమయిన కులాలకి, తెగలకి దువుల్లో, ఉద్యోగాల్లో రిజర్వేషన్ (అంటే ప్రిఫరెన్స్) పెట్టడానికి బ్బులేని తనం కారణం. కాని అదే సిద్ధాంతాన్ని ఇతర కులాల, తెగలకి ంప చేయమన్నా ససేమిర అంటున్నారు పాలకులు.

మనిషి డబ్బుకు స్వతహాగా గౌరవం యిస్తాడు. అయితే డబ్బుకి వుండదు కాబట్టి అది ఎవరి దగ్గరుంటే వాణ్ణీ ఆ డబ్బుకి

ప్రతిరూపంగా భావించి గౌరవం యిస్తారు. ఉదాహరణకి సైకిల్ దిగి స్టాండ్ వేసి ఓ రోడ్డు కూడలిలోని వాళ్ళని 'సుబ్బారావు ఇల్లెక్కడ?' అనడిగితే ఏమో అని కూడా జవాబు చెప్పరు. అదే ఏ.సి. మారుతి కారుని ఆపి అందులోంచి దిగినవాడిని అడిగితే జవాబు చెప్పడానికి పది మంది గుమిగూడతారు. మారుతి అంటే డబ్బే. డబ్బు లేకపోతే ఏ. సి. మారుతి రాదుకదా.

ఆడవాళ్ళు ఖరీదయిన పట్టుచీరలు, నగలు దిగేసుకోడానికి కారణం సరిగ్గా ఇలాంటిదే. డబ్బుందని ప్రదర్శించడం. డబ్బుంటే నౌకర్లు, చాకర్లు, డాక్టర్లు, లాయర్లు.... ఒకటేమిటి. సమస్తం మీ గడపముందు సిద్ధం. సోమర్ సెట్ మామ్ డబ్బు గురించి చక్కటి కామెంట్ చేసాడు. 'డబ్బు సిక్త్ సెన్స్ లాంటిది. మిగతా అయిదు సెన్సెస్ ఈ సిక్త్ సెన్స్ లేకుండా వుపయోగించలేవు' అని.

జననాలు, హత్యలు, ప్రేమలు, ద్వేషాలు, మోసాలు, వేషాలు ఎన్నో ఎన్నో ఇంకెన్నో కేవలం ఈ డబ్బు కోసమే.

నే రాసిన అనేక నవలలకి ఇతివృత్తం డబ్బే. 'డబ్బెవరికి చేదు?' అనే నవల్లో డబ్బు కోసం భార్యాభర్తల జంటలు విడాకులు తీసుకుంటారు. 'విటమిన్ యం' అనే నవల్లో డబ్బు కోసం ఓ జంట ఇష్టంలేని పెళ్ళి చేసుకుంటారు. డబ్బు కోసం 'సావిరహే' అనే నవల్లో హీరో హీరోయిన్ల ప్రేమని విఫలం చేయడానికి ప్రయత్నిస్తాడో పెద్దమనిషి. ధర్మయుద్ధం, రాక్షస సంహారం అనే నవలల్లో ఏకంగా డబ్బు కోసం హత్యలే చేస్తారు విలన్లు. 'ష్.... గప్‌చుప్' నవల్లో బేంక్‌లో డబ్బు మిస్ అవడం ఇతివృత్తం.

డబ్బంటే ఒట్టి కరెన్సీ నోట్లే కాదు, డబ్బంటే బంగారం, వెండి, ఫిక్సెడ్ డిపాజిట్‌లు, ఫేక్టరీలు, షేర్లు, డిబెంచర్లు, కార్లు, (పాతికవేలకి హోండా మోటర్ సైకిల్ కొనచ్చు. సెకండ్ హేండ్ కొనచ్చు) కైనటిక్ హోండాలు, వి.సి.ఆర్.లు. కలర్ టి.వి.లు... బొచ్చెడు.

డబ్బులోని తమాషా అది ఫెళఫెళలాడే కరెన్సీ రూపంలో

వుంటేనే ఓకే. వినియోగవస్తువులుగా మార్చుకుని తిరిగి నగదు రూపంలోకి మార్చుకోవాలనుకుంటే కోత తప్పదు. 'డిప్రిసియేషన్' అని ఇంగ్లీషులో. 'కొనబోతే కొరివి అమ్మబోతే అడివి' అని తెలుగులోకి తర్జుమా చేయవచ్చు దాన్ని. లక్షన్నర పెట్టి ఓ కారు కొని షోరూం నించి పదిగజాల దూరం నడిపించి మళ్ళీ అమ్మాలని ప్రయత్నించి చూడండి. ఈ తెలుగు సామెత ఏమిటో స్వయంగా మీకే అర్థం అవుతుంది.

హిందూ మతం డబ్బుని దేముడిగా భావించి ఆరాధిస్తుంది. లక్ష్మీదేవి స్వయాన ధనమే అని కొందరు హిందువుల్లో ఓ నమ్మకం వుంది. కాళ్ళు కనిపించేలా నించుని వున్న లక్ష్మీదేవి బొమ్మ షాపులో లేదా ఇంట్లో వుంటే డబ్బు నీళ్ళలా ఖర్చవుతుందని, కాళ్ళు కనపడకుండా కూర్చొని వున్న లక్ష్మీదేవి బొమ్మ వుంటే డబ్బు నిలకడగా వుంటుంది అని మన నమ్మకం.

మన పెద్దవాళ్ళు డబ్బుని ఎన్ని రూపాల్లో చూడచ్చో అన్ని లక్ష్మీదేవిలను సృష్టించారు. ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, (వి)జయలక్ష్మి, సంతాన లక్ష్మి, భాగ్యలక్ష్మి, ధాన్యలక్ష్మి, కనక మహాలక్ష్మి, ధైర్యలక్ష్మి.... ఇంకా చాలా. గొడ్లు కూడా మనకి లక్ష్మే.

ఓసారి యమధర్మరాజు ఓ ఆవు ప్రాణాన్ని పట్టుకెళ్ళడానికి ఓ ఇంటికెళ్ళాట్ట. అది గ్రహించిన ఆ ఇంట్లోని ముసలావిడ 'నాయనా, ఈ గోమాతని వదలి బదులుగా నా ప్రాణాలు పట్టుకెళ్ళు' అన్నదట. 'అదేం? నీ ప్రాణాల మీద తీపి లేదా' అని యముడడిగితే, 'లేకేం? కాని నేను ప్పుడు గోమాతలా పాలివ్వలేనుగా అది చస్తే పాలు లేక అంతా చ్చేకంటే నే నొక్కదాన్ని చచ్చి మిగతా కుటుంబ సభ్యులు తికితే చాలు' అన్నదట. పూర్వం పిల్లనిచ్చేప్పుడు ఎన్ని న్నాయి, ఎంత పశుసంపద వుంది అని చూసేవారు.

మనం ధరించేది ఏదయినాసరే డబ్బు ఆకర్షణీయంగా కనిపించేలా . బిర్లా లెవల్ వాడు గోచీతో తిరుగుతుంటే 'భలే గొప్ప ' అనుకుని మనం కూడా గోచీల్తోనే తిరుగుతాం. అందుకే ప్పుడూ ఇండియాకి సంపన్న దేశాలనించే దిగుమతి అవుతుంటాయి.

డబ్బులో కొంత డబ్బు శక్తివంతమయింది, కొంత బలహీన మయినది అంటే నవ్వొస్తోందా? నవ్వకండి. అది నిజం. అత్యంత శక్తివంతమయిన డబ్బు (అమెరికన్) డాలర్. ఆ తర్వాత డ్యూష్ మార్క్, పౌండ్, యెన్ వగైరాలు. మన రుపీ కన్నా బలహీనమయింది శ్రీలంక, నేపాల్, పాకిస్తాన్ రూపాయలు. అటు ఆఫ్రికన్ దేశాల్లోని కరెన్సీ, యుగోస్లేవియా. బ్రెజిల్ లాంటి దేశాల్లోని డబ్బు మన డబ్బు కన్నా మరీ చిక్కిపోయింది.

చిన్నప్పుడు నా జుట్టు కట్ చేస్తూ మా బార్బర్ సన్యాసి ఓ కథ చెప్పాడు నాకు. ఓ రాజుగారు ఇద్దర్ని పిలిచి ఇంకొకడ్ని ధనాగారానికి భోజనశాలకి పంపించి ఎవరికి కావలసినంత వాణ్ణి తీసుకోమన్నాట్ట. అలాగే కావలసినంత భోంచేయమన్నాట్ట. భోజనశాలకి వెళ్ళినవాడు కడుపు పగిలేలా మెక్కి చాలన్నాట్ట. ధనాగారానికి వెళ్ళిన వాడికి ఎన్ని సంచులు బంగారు నాణాలిచ్చినా, 'చాలు' అనలేకపోయాట్ట.

ఈ నైజం ఈ నాటికి మనుషుల్లోంచి పోలేదు. మరో రెండు వేల ఏళ్ళ తర్వాత కూడా పోదు. కిక్ బేక్సు, లేండ్ గ్రేబింగ్స్, కుంభకోణాలు అందుకు బలమయిన వుదాహరణలు. నిత్య జీవితంలో ఇచ్చే అన్ని లంచాలని నా అకౌంట్స్‌లో 'ఫారిన్ ఎయిడ్' అన్న అకౌంట్ హెడ్ క్రింద రాసుకుంటాను. ఎందుకంటే ఆ లంచాలు వుద్యోగస్థుల నుంచి అంచెలంచెలుగా పైన వున్న మంత్రి చేతికి చేరి, క్రమంగా రూపాయి డాలర్‌గా మారి విదేశీ బేంకుల్లోకి వెళ్తుంది. ఆ పెట్టుబడితో ఆ దేశాలు బాగుపడతాయి కాబట్టి. ఓ మాజీ మంత్రి తన భార్యని ప్రేమగా 'మిసెస్ 345789' అని పిలుస్తూంటాడు. అది అయ స్విస్ బ్యాంక్ నంబరన్న మాట.

డబ్బు సుఖాన్ని కొనలేదు అంటూంటారు. వాళ్ళని బ్లూ కేసెట్ని చూడమనండి. ప్లేబాయ్ మేగజైన్ ఓసారి కొనమనండి. అ మాటంటారేమో చూడండి. డబ్బు కొనలేనిది ఏదీ లేదు అని కూడ అంటుంటారు. అబద్ధం. డబ్బుతో బీదరికాన్ని కొనలేం.

డబ్బు మీద ఓ పీఠాధిపతి ఓ మీటింగ్‌లో చెప్పిన పిట్టకథ

ఒకటి విన్నాను. ఒకాయన దేముణ్ణి ప్రార్థిస్తే ఆయన ప్రత్యక్షం అయ్యాడు. 'దేముడా మాకు వెయ్యేళ్ళయితే నీకు ఎంతకాలం' అనడిగితే 'ఓ క్షణం' అన్నాడట దేముడు. 'మాకు వెయ్యి వరహాలవుతే నీ కెంత డబ్బు!' అని అడిగితే 'ఒక్క వరహ' అన్నాడట దేముడు. అయితే నాకు 'ఆ వరహా ఇవ్వు' అని ఆ భక్తుడు కోరితే ఆ దేముడు 'ఓ క్షణం ఆగు' అని మరుగయ్యాడట. డబ్బు విలువ చాలామందికి చిన్నప్పుడే తెలుస్తుంది. నాలా. నా ఆరేడేళ్ళప్పుడు ఓ చిల్లుకాణీ నోట్లో వుంచుకుని పొరపాట్న మింగేసాను. ఆ సంగతి గుర్తుంచుకుని మా అమ్మ నేను దాన్ని మర్నాడు ఉదయం తీసి కడిగి ఇచ్చేదాకా కాఫీ ఇవ్వలేదు. అఫ్‌కోర్స్. ఆ రోజుల్లో కాణీ డబ్బుకున్న విలువ ఈ రోజు పది రూపాయలకి కూడా లేదు.

ఏతావాతా అంతా గుర్తుంచుకోవాల్సిన విషయం డబ్బు కొబ్బరి పీచు లాంటిది కాని కొబ్బరి కాదు. అది భోజనాన్ని ఇస్తుంది కాని ఆకలిని కాదు. ఔషధాన్ని కొంటుందికాని ఆరోగ్యాన్ని కాదు. పరిచయస్తుల నిస్తుంది కాని స్నేహితుల్ని కాదు. ఓ రోజు సంతోషం ఇస్తుంది కాని మనశ్శాంతిని కాదు. డబ్బు ఇవ్వని ఈ మిగతావి కూడా మనిషికి డబ్బంత సమానంగా ముఖ్యం.

## మిస్టర్ వెంగళ్రావ్

ఈ కాలం రెగ్యులర్‌గా చదివేవారికి మిస్టర్ వెంగళ్రావు ...యమే. ఓసారి మీకతన్ని గుర్తు చేయాలంటే, అతను రేడియోని ... దాకా ఎందుకు కొనలేదో చెప్తే చాలు. కలర్ రేడియో కోసం ...ు.

... మేం ఇద్దరం రూంమేట్స్‌గా వుండేప్పుడు చదువుకునే రోజుల్లో ...ా ధనవంతుడవ్వాలని అనేక మార్గాలకోసం ఆలోచించేవాడు. ఆ